# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

శనివారం
10.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


## నిరుద్యోగులపై బీఆర్ఎస్‌ది

# కపట ప్రేమ

## పదేళ్లు వంచించిన చరిత్ర



లీకేజీలతో లక్షలాదిమంది నిరుద్యోగుల ఉసురుతీసింది బీఆర్ఎస్‌కాదా?

వారి మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది

అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా?

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ భర్తీ విషయంలో పారదర్శకతకే పెద్దపీట వేశాం

నా మాటలను కావాలనే వక్రీకరణ,దుష్ప్రచారం

ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

9

నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు.

నోటిఫికేషన్లు ఏవీ అని

## నిలదీసినందుకు లాఠీ-ఛార్జా?

కేటీఆర్ మండిపాటు



9

## జీవించి ఉన్న మేక నుంచి

# రక్తం సేకరణ



10

ఈ ఏడాది రిటైర్‌మెంట్ కానున్న

## రాజ్యసభ సభ్యులు వీరే



**హైదరాబాద్ :** 2026లో రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల జాబితాను రాజ్యసభ సచివాలయం శుక్రవారం బులిటెన్‌ను విడుదల చేసింది. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్‌మను సింఘ్వి ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారని వెల్లడించింది. జూన్‌లో నలుగురు ఆంధ్రప్రదేశ్ సభ్యులైన వైకాపా ఎంపీలు అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, టీడీపీ సభ్యుడు సానా సతీష్ రిటైర్ట్ కానున్నట్లు వివరించింది. ఈ సందర్భంగా రాజ్యసభ సచివాలయం అన్ని రాష్ట్రాలు, నామినేటెడ్ సభ్యుల రిటైర్‌మెంట్ జాబితాను విడుదల చేసింది.

## టికెట్ల ధరల పెంపుపై ఆగ్రహం


ఎందుకు ప్రతిసారి టికెట్ల ధరలు పెంచుతున్నారు

తెలంగాణ హైకోర్టు సీరియస్

'రాజా సాబ్' సినిమా నిర్మాతలకు హైకోర్టు షాక్

టికెట్ రేట్ల పెంపు మెమో సస్పెండ్

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ సమయంలో టికెట్ల ధరలు పెంచడం సర్వసాధారణం అయ్యింది. తాజాగా ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీకి ఎదురైంది. రాజా సాబ్ మూవీ టికెట్ల ధరల పెంపును సవా ల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో శుక్రవారం విచారణ చేపట్టింది. పెద్ద సినిమాలు రిలీజ్ అయినప్పుడు నిబం ధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపు నకు అనుమతిస్తున్నారన్న న్యాయవాది విజయ్




గోపాల్ పిటిషన్‌పై విచారణ చేసింది హైకోర్టు. టికెట్ పెంపు విషయంలో హోం శాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని కోర్టు దృష్టికి విజయ్ గోపాల్ తెచ్చారు. జిల్లా స్థాయి కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు టికెట్ల ధరల పెంపు మోమోపై ఆగ్రహం (మిగతా..10లో..)



10

డీజీపీ శివధర్‌రెడ్డికి

## హైకోర్టులో ఊరట

డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం

# తెలంగాణ ఆడ పడుచులకు ముగ్గుల పోటీలు

**అల్ఫోర్స్ విద్యాసంస్థల సౌజన్యంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం**

**వాస్తవం : వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో ఈ నెల 13 న ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరుగుతుందని, న్యాయ నిర్ణేతల తుది నిర్ణయం మేరకు పోటీలో పాల్గొనేవారు వేసిన ముగ్గులలో మూడింటిని సెలెక్ట్ చేసి ఇదే రోజు 11 గంటలకు పోటీల్లో గెలుపొందిన వారికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి, ముఖ్య అతిథులచే బహుమతుల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. ప్రథమ బహుమతిగా రూ.5 వేల విలువైన పట్టు చీర, ద్వితీయ బహుమతిగా రూ. 3 వేల విలువైన పట్టు చీర, అలాగే తృతీయ బహుమతిగా రూ.2 వేల విలువైన పట్టుచీర, అంతే కాకుండా పోటీలో పాల్గొన్న ప్రతీ ఆడపడుచులకు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందని, పోటీలో పాల్గొనే మహిళలు ముగ్గులు వేయడానికి సంబంధించిన ముగ్గుపిండి, కలర్స్ వారే తీసుకుని రావాల్సిందిగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, వివిఎన్ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ పివి మాధవ్ రాజు తెలియ జేశారు. ఈ పోటీల్లో పాల్గొనే మహిళలు ఈ నెల 12 న సాయంత్రం 5 గంటలలోపు ట్రస్ట్ ఫోన్ నంబర్ 924 69 39388కు సంక్రాంతి ముగ్గులపోటీ అని వాట్స్ ఆప్ ద్వారా గాని, టెస్ట్ మెసేజ్ ద్వారా పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# గాలిపటాలే ఉరి తాళ్ళవుతున్నాయి జాగ్రత్త

**చైనా మాంజా వాడితే కఠిన చర్యలు**

**మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్**

**వాస్తవం : మందమర్రి:**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో ప్రజలు, ముఖ్యంగా యువత తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్ సూచించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.చైనా మాంజా గొంతుకు తగిలితే కోసుకుపోయే ప్రమాదం ఉందని, గతంలో ఇలాంటి ఎన్నో విషాద ఘటనలు సంభవించాయని ఆయన గుర్తుచేశారు.పర్యావరణానికి మేలు చేసే పక్షులు ఈ దారానికి చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని ఫ్యాన్సీ ,జనరల్ స్టోర్లలో నిషేధిత మాంజా విక్రయిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు వారు ఏ రకమైన దారం వాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. మిలన్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వీరు పట్టణంలోని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలకు, వ్యాపారులకు చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.



# బార్ అండ్ రెస్టారెంట్లో భారీ అగ్నిప్రమాదం

**40 లక్షల రూపాయల ఆస్తి నష్టం**

**వాస్తవం : మరిపెడ**

బార్ అండ్ రెస్టారెంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ కేంద్రంలోని 7హిల్స్ బార్ అండ్ రెస్టారెంట్లో ఈ తెల్లవారుజామున 5.30 ప్రాంతంలో పొగలు రావడంతో అటుగా వచ్చిన వాకర్స్, రైతులు, అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది 2 గంటల పాటు తీవ్రంగా శ్రమించి మంటలార్పారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది. కాగా, ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు, సుమారు రూ.40 లక్షల ఆస్తి, లిక్కర్ నష్టం వాటిల్లినట్లు బార్ యజమాని దుబ్బాక నరేష్ రెడ్డి వెల్లడించారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంతో కౌంటర్లో ఉన్న ముఖ్యమైన ఫైల్స్, కొంత నగదు మంటల్లో కాలిపోయినట్లుగా ఆయన తెలిపారు.



# వేములవాడలో ఎరువుల దుకాణాల తనిఖీ

**యూరియా కొరత లేదు.. ఆందోళన వద్దు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ..మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం మండలంలో 60 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేరకే ఎరువులను విక్రయించాలని డీలర్లకు సూచించారు. భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఎప్పటికప్పుడు సరఫరా కొనసాగుతుందని, రైతులు నానో యూరియా వాడకంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ పాల్గొన్నారు.

# లక్ష్మీకేశవ పెరుమాండ్ల జాతరకు ముస్తాబైన ఎల్లారెడ్డిపేట



**వాస్తవం:ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం మాఘ మాస అమావాస్య సందర్భంగా నిర్వహించే లక్ష్మీ కేశవ పెరుమాండ్ల (ఆంజనేయస్వామి) గుట్టమీద జాతరకు ఈసారి కూడా ఘన ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మ కేశవ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవస్థానంలో మాఘ అమావాస్య (గుట్టమీద జాతర) సందర్భంగా తేదీ 18-01-2026 ఆదివారం రోజున జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.ఈ జాతరకు ఎల్లారెడ్డిపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.అలాగే ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక సహాయం అందించి సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. భక్తులు ఆలయ అభివృద్ధి కోసం ధన రూపేణా, వస్తురూపేణా కానుకలు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# చుక్క రక్తం కోసం చివరిదాకా రణమే

**బతకడానికి రక్తం, ఏడవడానికి ఓపిక లేక రోగులు విలవిల**

**ప్రభుత్వాసుపత్రిలో రక్తం కోసం తల్లడిల్లుతున్న వైనం**

**దయగల వారు దాతలుగా- మానవులందరు మాధవులుగా మారే క్షణం**

**(మోకనపల్లి బద్రి)**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా ప్రభుత్వ పెద్దాస్పత్రిలో గత కొంతకాలంగా.. రక్త దాన శిబిరాలు నిర్వహించక రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమ్యా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీలకు, కిడ్నీ డయాలసిస్ పేషెంట్లకు అత్యవసంంగా ఆపరేషన్లు చేసుకునే వారికి రక్తం కొరత చాలా తీవ్రంగా ఏర్పడింది. బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేని కారణంగా.. తల సేమియా సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులు మృత్యువుతో పోరాడుతున్నారు. దయగల హృదయం గల వారు, ఈ వ్యాధిగ్రస్తులకు ప్రాణదాత లుగా మారి , రక్తదానానికి ముందుకు వచ్చి ,బ్లడ్ బ్యాంకులో రక్త దానం చేయగలరని సమాజ ఉద్ధారకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు ,కార్మికులు, కర్షకులు ,పోలీస్ శాఖ వారు రెవిన్యూ శాఖ వారు వెంటనే స్పందించి రక్తదాన శిబిరాలు నిర్వహించి, తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణభిక్ష పెట్టాలని కొనఊపిరితో కొట్టుమిట్టాడుతూ.. ప్రాధేయ పడుతున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు కూడా అధింగా రక్తం కొరత కొరతతో ఇబ్బంది పడుతూ ప్రాణాపాయ స్థితిలో తల్లడిల్లుతున్న సాటి మనిషిని రక్షంచే మంచి హృదయం ఉన్న మనుషుల్లాగా ఆలోచించి. మీ ప్రాంతంలో లేదా మీ పట్టణంలో అనేకముగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, రక్తం కోసం తల్లడిల్లుతున్న ఈ అభాగ్యులను ఆదుకోవాలని విలపిస్తున్నారు. ఇప్పటికైనా.. జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ వైద్యాధికారులు ,పరిశోధకులు తెలంగాణ రాష్ట్రంలో నిత్యం పెరిగిపోతున్న రక్తహీనత సమస్యపై సమగ్ర సర్వే నిర్వహించి, ఈ సమస్య ఎందుకు వ్యాపిస్తుంది. దీనికి కారణాలు ఏమిటి ?అదే విధంగా పరిష్కారం మార్గాలు ఏమిటి? ఎలా ఈ రక్తహీనత సమస్య నుండి ప్రజల్ని బయటపడేయ్యాలో వెంటనే ఆలోచన చేయాలి, ప్రజలకు రక్తహీనత సమస్య పైన పలు సూచనలు జారీ చేయాలంటూ.. ప్రజలందరూ అభిప్రాయపడుతున్నారు.






# బార్ అసోసియేషన్ కార్యాలయానికి మౌలిక వసతులు కల్పించండి

**తోటకూర వజ్రేష్ యాదవ్‌కు వినతి పత్రం**



**మేడిపల్లి : వాస్తవం :** మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప్పల్ కోర్ట్ సముదాయంలో మౌలిక వసతులు, బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌ని జూనియర్ న్యాయవాదులు కలిసి వినతి పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదులు లోడె పవన్ గౌడ్, పుట్ట లక్ష్మణ్, నాగరాజు, మిణుకురి శ్రీనివాస్,రవి,నేహ,కావ్య,క్రిష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వాడితే కఠిన చర్యలు

**మద్నూర్ ఎస్సై రాజు హెచ్చరిక**



**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో ప్రజలు, ముఖ్యంగా యువత తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని మద్నూర్ ఎస్సై రాజు సూచించారు. శుక్రవారం మద్నూర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.చైనా మాంజా గొంతుకు తగిలితే కోసుకుపోయే ప్రమాదం ఉందని ఎస్సై వివరించారు ఎస్సై రాజుతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు. వీరు పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలకు, వ్యాపారులకు చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పెద్దపల్లిలో పురపోరు కసరత్తు జోరు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**




పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. చైర్మన్ పదవులను కైవసం చేసు కోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నాయి. గతంతో పోలిస్తే మెరుగైన పంచాయతీ స్థానాలను సాధించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీలలో జోష్ పెంచింది. ఈ క్రమంలో ఆయా పార్టీలు పోటాపోటీగా పోరుకు సన్నహాలకు శ్రీకారం చుట్టాయి.పురపాలిక ఎన్నికల్లో పాగా వేసేలా వ్యూహాలు పన్నుతున్నాయి.ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు కసరత్తులు ప్రారంభించడంతో పెద్దపల్లి మున్సిపాలిటీలో రాజకీయ వేడి మొదలైంది.పెద్ద ఎత్తున్న ఆశవహులు ఎన్నికల బరిలో నిలువనున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో ఎన్నికల కోసం అన్ని పార్టీలు సన్నద్ధం అవుతున్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో వార్డుల ఓటరు జాబితా సవరణ కోసం అభ్యంతరాలను అధికారులు స్వీకరిస్తున్నారు. ఈనెల 10న ఓటరు తుది జాబితా విడుదల చేయనున్నట్లు చెబుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ**

పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. వీటితో పాటు వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్ల కేటాయింపు ఏ విధంగా ఉంటుందని సర్వత్రా చర్చ జరుగుతోంది.పోటీలో ఉండాలని బావిస్తున్న ఆశవహులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది.ఈ సారి రిజర్వేషన్లు ఎవరికి అనుకులిస్తాయోనని చర్చించుకుంటున్నారు. వార్డుల్లో రిజర్వేషన్ల కేటాయింపుపై ఉత్కంఠ నెలకొంది. కాగా మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీలతో పాటు ఇతర పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి.మున్సిపాలిటీనీ కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయంతో మున్సిపాలిటీ పోరులో కూడ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 వార్డులు ఉండగా ఆయా వార్డులకు కౌన్సిలర్లుగా ఎవరిని బరిలో దించాలని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిల ర్లుగా పోటీ చేసేందుకు ఆశవహులు ఆదినాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. తమకే అవకాశం కల్పించాలంటూ నాయకుల వద్దకు క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను
వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

## భూ నిర్వాసితుల హక్కులను సాధించిన

# కాళ్ళకల్ నరసన్న మరణం తీరని లోటు

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**వాస్తవం:మనోహరాబాద్:**

భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం,సహాయం కోసం పోరాడి గెలిచిన వీరుడు కాళ్లకల్ నరసన్న అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు.అనారోగ్యంతో అమరత్వం పొందిన కాళ్లకల్ నరసన్న మృత దేహానికి శుక్రవారం నివాళులర్పించి జోహార్లు చెప్పారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ 2004 వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో భారీ పరిశ్రమల శాఖ మంత్రి గీతారెడ్డి కాళ్ళకల్లో కార్ల కంపెనీ కోసం వేలాది ఎకరాలను బలవంతంగా గుంజుకున్న సందర్భంలో నరసన్న నాయకత్వంలో కాళ్ళకల్ భూ నిర్వాసిత సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సంఘం ఆధ్వర్యంలో భూమి పై హక్కు కోసం పోరాడరని శంకర్ గుర్తు చేశారు.పోలీసు నిర్బంధాన్ని ప్రతిఘటించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారాన్ని సాధించాడని శంకర్ వివరించారు.భూ నిర్వాసితుడిగా ఉంటూనే నిర్వాతుల సంఘం కట్టి సమాచార చట్టం,భూసేకరణ చట్టం పైన అవగాహన పెంచుకొని తన తోటి రైతాంగానికి,కూలీలకు అవగాహన కల్పించి తద్వారా న్యాయమైన పరిహారం సాధించేందుకు పోరాటం చేశారన్నారు.ఈ పోరాటంలో అనేక మందిని సమీకరించాడని,ప్రొఫెసర్ కోదండరాం,అదేవిధంగా నాటి శాసనసభ పక్షలు నాయకులు మంత్రి తన్నీరు హరీష్ రావు,ఈటల రాజేందర్,న్యాయవాది రవికుమార్, సామాజిక కార్యకర్త డాక్టర్ ఉష సితాలక్ష్మీ అనేక సంఘాల నాయకులను కార్యకర్తలను గ్రామానికి పోరాట శిబిరానికి ఆహ్వానించి పోరాటాన్ని పదనెక్కించాడన్నారు.న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించాడన్నారు.ఈ సందర్భంలోనే దళిత బహుజన ఫ్రంట్ కు అత్యంత మిత్రుడుగా మారి దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారన్నారు.ఇటీవల కాలంలో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతొజిగూడలో దళితులు డబ్బు కొట్టకపోవడంతో సాంఘిక విధించారని,సాంఘిక బహిష్కరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నరసన్న కీలకపాత్ర వహించాడన్నారు.అదేవిధంగా పరిక బంద,బిలిపూర్ ఇలా అనేక సంఘటనలో నిజనిర్ధారణ కమిటీగా వెళ్లి బాధితుల పక్షన నిలిచాడు. గీతారెడ్డి గజ్వేల్ నుండి జహీరాబాద్ కు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మారినప్పుడు జహీరాబాద్లో గీతారెడ్డిని ఓడించాలని బ్యానర్ కట్టి పాదయాత్ర చేశాడన్నారు. అదేవిధంగా నరసన్న మానవతవాది మానవీయ కోణాలను ఆవిష్కరించాడన్నారు.తన చుట్టుపక్కల ఉన్న ఎవరికైనా ఆపదవస్తే అండగా నిలిచాడన్నారు.దళిత ఉద్యమాలకు ప్రజా ఉద్యమాలకు నిరంతరం అండగా నిలుస్తూ సామాజిక కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించాడన్నారు. ఆర్య సమాజ్ ఆలోచనలను ఆచరిస్తూనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గంలో పయనించాడన్నారు. కాళ్లకల్ నరసన్న మరణం ఈ ప్రాంత ప్రజానీకానికి హక్కుల ఉద్యమానికి దళితుల పోరాటానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని,ఆయన మరణాన్ని జీర్ణించుకోలేనిదన్నారు.ఈ సందర్భంగా మైలారం నరసింహ కుటుంబానికి దళితుల సంతాపం ప్రకటించారు..



మైలారం నరసింహ..

# సకాలంలో
# జాతర పనులు పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**

**రామగుండం,నీరుకుల్ల గోలివాడ సమక్క సారలమ్మ జాతర నిర్వహణపై సమీక్ష**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

శుక్రవారం అదనపు కలెక్టర్ డి. వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద,అంతర్గాం గోలివాడ,సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో గోదావరిఖని,గోలివాడ,నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని,జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని,అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు.జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని,శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని,ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట,స్నానాలు ఆచరించడానికి షవర్స్,స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు.విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని,గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం,మందులు అందుబాటులో ఉంచాలని,ఫైర్ ఇంజన్ 24 గంటల





పాటు షిఫ్ట్ డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు.జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని,ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని, అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పుణ్య స్నానాలు చేసే ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు,జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం,పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు,నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని,గోదావరిఖని ఆర్టీసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని,జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని,పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్,కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి,జిల్లా అధికారులు,దేవాదాయ శాఖ అధికారులు,సింగరేణి,ఎన్టిపిసి అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పాంబండ తండా సర్పంచ్ మాలోత్ మాలి ఉమ్లా**

**బస్సు ఏర్పాటుతో పాంబండ తండావాసుల హర్షం**

**వాస్తవం : మరిపెడ**



నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీ సీ బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మాలోత్ మాలి ఉమ్లా అన్నారు.శుక్రవారం బస్సు గ్రామాలకు చేరుకోగా సర్పంచ్ మాలి తండా పెద్దలు, నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం మహబూబాబాద్ నుండి బయలుదేరిన బస్సు కురవి, మరిపెడ, గిరిపురం క్రాస్ రోడ్, పాంబండ తండా, తాళ్ళ ఊకల్, తానంచర్ల మీదుగా సూర్యాపేటకు చేరుకుంటున్నారు. మధ్యాహ్నం సూర్యాపేట నుండి బయలుదేరిన బస్సు నూతనకల్, తానంచర్ల,తాళ్ళ ఊకల్,పాంబండ తండా,గిరిపురం క్రాస్ రోడ్, మరిపెడ బంగ్లా మీదుగా మహబూబాబాద్‌కు చేరుకుంటున్నారు. అదేవిధంగా సాయంత్రం కూడా బస్సు సర్వీస్ ఉంటుందన్నారు.ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం పాంబండ తండా మీదుగా మహబూబాబాద్ నుండి సూర్యాపేట, సూర్యాపేట నుండి మహబూబాబాద్ కు బస్సు సర్వీసు నడుస్తుందని తెలిపారు. ఈ బస్సు సర్వీస్‌ను గ్రామస్తులు, తండవసులు, పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిసి బస్సు ఏర్పాటుతో మరిపెడ మండలంలోని పాంబండ తాండవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు ఇరానీ,వార్డు మెంబర్లు బిచ్చు,నరేష్,బద్రు, అరుణ,సునీత,తండా పెద్దలు రెడ్యా,నాయకులు గోపి, వెంకన్న,బాలరాజు,రెడ్యా,రవి,కుమార్,నాగరాజ్ లోకేష్,బాబు,బాలు,మంగ్యా,నరేష్,మల్సూర్,సక్రం సోమ్లా నరహరి లాల్ సింగ్ యుగంధర్ వీరన్న తండా పెద్దలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**ఓసి జేఏసీ నేతలు కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న**

**ఓసి ల సింహ గర్జన సభ సక్సెస్ కోసం జగిత్యాలలో బైక్ ర్యాలీ**

**జగిత్యాల : వాస్తవం**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మహంకాళి రాజన్నలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జనవరి 11నవరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభవిజయవంతం చేయడానికి గాను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓసి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల టౌన్ హాల్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్, మార్కెట్, పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తా, యావర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. రెడ్డి,వెలమ,వైశ్య,బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, కో కన్వీనర్లు కొప్పెర వెంకట్ రెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు ప్రసంగిస్తూ...ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం ఈనెల 11 న సాయంత్రం 3 గంటలకు హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి "ఓసి ల సింహగర్జన" భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాల కతీతంగా



అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస నాయకులు పిలుపు నిచ్చారు.మోటారు సైకిల్ ర్యాలీలో నాయకులు మోతె ఉమాపతి శర్మ,ఎన్నం రాంరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి,దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి,ఉత్తూరి గంగాధర్,అయిల్నేని స్వప్న,సంత గౌతమ్ రెడ్డి,సిరిసిల్ల వేణుగోపాల్,బండారి చంద్రశేఖర్, నూనె శ్రీనివాస్,కరండ్ల మహేష్,బొల్లం పాపన్న, యాంసాని శ్రీనివాస్, సంతోష్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు



**కొడిమ్యాల : వాస్తవం**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మండల బీజేవైఎం అధికార ప్రతినిధి మొగిలి వెంకటేష్ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దావఖానలో అత్యవసరంగా దీం రక్తం అవసరం ఉన్నందున సంప్రదించగా మానవత్వం దృక్పథంతో స్పందించి వెంటనే హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన తోటము ఓదమ్మ 66 సంవత్సరాల వయసు గల వృద్ధురాలికి రక్తదానం చేయడంతో ఈ సందర్భంగా వెంకటేష్ ని హాస్పిటల్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు పలుమార్లు రక్తదానం చేయడం జరిగిందని వెంకటేష్ తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్స్ క్యాలెండర్

# ఆవిష్కరించిన సింగిరెడ్డి పద్మారెడ్డి



**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మేయర్**

**అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్**

**మేడిపల్లి : వాస్తవం**

జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ డివిజన్ మణికంఠ నగర్ కాలనీలో శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మణికంఠ నగర్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.పేద మధ్య, తరగతి విద్యార్థులకు సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యా బోధన చేస్తున్న స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ లావణ్య




**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట మాడల్ స్కూల్ లో సర్పంచ్ కముటమ్ లావణ్య ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం పి డి ఓ శశికళ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ గడ్డమీది వార్డు మెంబర్‌లు కూస జ్యోతి, రాగుల కనుకవ్వ, కూషాల అంజయ్య ,దొంతి అశోక్, దొంతి రవీందర్, ఏనుగుల సుజాత నాయకులు రవీందర్ ఏనుగుల రవీందర్ శ్రీనివాస్ నరేష్ పంచాయతీ కార్యదర్శి సంధ్య ప్రిన్సిపాల్ గంగాధర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న సర్పంచ్

**అంతిమ యాత్రకు 'చల్లని' బాసట**

**నెల రోజుల్లోనే హామీ అమలు..**

**తండ్రి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ విరాళం**



**తుంగతుర్తి, జనవరి 9 (వాస్తవం) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల్లోనే నెరవేర్చి అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. గత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, శుక్రవారం రోజు గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ (శీతల పేటిక) ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "నా తండ్రి కీర్తిశేషులు కుంచాల వెంకట్రామిరెడ్డి జ్ఞాపకార్థం, నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతగా ఈ బాక్స్‌ను విరాళంగా ఇస్తున్నాను. గ్రామంలోని పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే, వారి పార్థివ దేహాన్ని భద్రపరచుకోవడానికి అదనపు ఆర్థిక భారం పడకూడదనే సదుద్దేశంతోనే దీనిని ఉచితంగా అందుబాటులోకి తెచ్చాను" అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే, ప్రజల కష్టాలను గుర్తించి హామీని అమలు చేయడం పట్ల గ్రామ మేధావులు, ప్రజలు సర్పంచ్‌ను అభినందించారు. అన్నారం గ్రామం దినదినాభివృద్ధి చెందుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్, కడారి సుకన్య, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, దేవదాసు, ఏటెర్గు శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, యాదగిరి, బోర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ వయస్సు పెంచవద్దు

**ఉపాధ్యాయ సేవా సామజిక వేత్త**

**కె. ఆనందరావు**

**వాస్తవం : అంతర్గాం**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు పెంపును వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సేవా సామాజిక కార్యకర్త కె.ఆనందరావు పలువురు యువకులతో కలిసి రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వయోభారం, స్వల్ప అనారోగ్య సమస్యలు,మానసిక ఒత్తిడి,క్షేత్రస్థాయి పర్యటనలు,ప్రయా ణాలు,వేగవంతమైన సాంకేతిక పరిజ్ఞానం వంటి సమస్యలతో ఉద్యోగ విరమణ వయస్సు పెంపు పట్ల ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ఆసక్తి కనబరచడం లేదు. ఉద్యోగ విరమణ అంతరం ఉద్యోగులకు ఇచ్చే ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వలేక ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఆశనిపాత మైందన్నారు. గత ప్రభుత్వం 58 సం.నుండి 61 సం.లకు ఉద్యోగ విరమణ వయస్సు పెంపు వల్ల మూడు సంవత్సరాలు నియామకాలు అగాయి, ఇప్పుడు మరో మూడు సంవత్సరాలు పెంపు, నియామక ప్రక్రియను మరో ఆరుసంవత్సరాలు వెనక్కు వెళుతుంది. నిరుద్యోగులు మరో ఆరు సంవత్సరాలు ఎదురు చూడాలి. ఈ లోగా లక్షల మంది యువకులు ఉద్యోగ కనీస వయస్సును కోల్పోతారు. శాశ్వత నిరుద్యోగులవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ నెరవేర్చాలన్నారు.





ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనలను విరమించి కోవాలని కోరారు. కొత్త తరానికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు బి.లక్ష్మికి వినతి పత్రం అందజేశారు.

**దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు**

# ఫాతిమా షేక్ జయంతి



**వాస్తవం: వేములవాడ**

భారత దేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు, బడుగుల జీవితాల్లో వెలుగు రేఖగా నిలిచిన విద్యావేత్త, సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ 195 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారంఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మనారాయణ మాట్లాడుతూ....మానవ హక్కులంటే, సమాజంలోని అన్ని వర్గాల హక్కులని, ముఖ్యంగా బలహీన వర్గాలు, మహిళలు, పిల్లల హక్కులని, వాటి సాధనకు అక్షరమే ఆయుధమని నమ్మిన సమాజ సేవకురాలు ఫాతిమా షేక్ అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రంగురంగులతో ముగ్గులు వేసి అలరించారు. చిన్నారులకు చిరు బహుమతులు అందజేశారు.

# మానవత్వం మిగిలే ఉందని నిరూపించిన దాతలు

**బాధితునికి మెరుగైన వైద్యానికి రూ. 10వేల ఆర్థికసహాయం అందజేత**

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణ శివారు నాంపల్లి గ్రామానికి చెందిన శనిగరపు శైనుకు ఉండడానికి కూడా స్వంత ఇల్లు లేక వేరేవాళ్లు కట్టి విడిచి పెట్టిన ఇల్లు ఉంటే అనారోగ్యంతో ఉన్న శైనును ఆ ఇంట్లో ఇతన్ని పడవేశారు. ఆటో నడుపుతూ జీవనంకొనసాగిస్తున్న క్రమంలో విధి వక్రించి. ఇతనికి కుడి కాలు చేయి పడిపోయింది. మెదడులో బ్లడ్ క్లాట్ అయ్యి వేములవాడలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చూపిస్తే ఇక్కడ ట్రీట్ మెంట్ లేదని, కరీంనగర్ తీసుకొని వెళ్ళమని అక్కడి డాక్టర్ లు చెప్పారని, ఇతనికి ఇంకా బ్లడ్ క్లాట్ అవుతుందని అతని చేతిలో చిల్లిగవ్వ లేక మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్న నాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద శైనూ కు మీ వంతు సహకారం అందించండని అతని బంధువులు సమాచారం ఇవ్వడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు విరాళాల రూపంలో దాదాపు రూ. 7200 వరకు అందించగా, ట్రస్ట్ ద్వారా మరికొంత కలిపి శైనూ కు మెరుగైన వైద్యం కోసం రూ. 10వేల రూపాయలు శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సభ్యులు మధు మహేష్, సభ్యులు వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత్రికేయ మిత్రులు కనుకుల ఆనంతరెడ్డి,సామల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
వాస్తవం


వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

# ఆత్మకూరులో గుట్కా,అంబర్ స్వాధీనం



వాస్తవం : ఆత్మకూర్

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుడేప్పాడు సెంటర్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు నిషేధిత గుట్కా, అంబర్ పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు. శనివారం ఆత్మకూరు ఎస్ఐ,సిబ్బంది వాహన తనిఖీలు చేపడుతుండగా,ఎరుపు రంగు స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి తనిఖీ లేకుండా వెనక్కి మళ్లి పారిపోయేందుకు యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్కూటీని ఆపి తనిఖీ చేయగా,అందులో నాలుగు బ్యాగుల్లో నిషేధిత అంబర్, గుట్కా పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి.విచారణలో నిందితులు హుజురాబాద్ కు,చెందిన నారాల గోవింద్,అప్పురాబేగం,లుగా వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన అంబర్, గుట్కా ఉత్పత్తులను మేడారం ప్రాంతానికి విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వారు అంగీకరించారు.స్వాధీనం చేసుకున్న పొగాకుఉత్పత్తుల విలువ సుమారు రూ.21,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు స్కూటీని కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చట్టప్రకారం కొనసాగుతున్నట్లు ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి నంబర్‌కి రేటు.. జైలు నంబర్‌కి రూటు

**రూ. 6 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గానుగుబండ కార్యదర్శి**

**నిందితుడి ఇళ్లు,కార్యాలయంలోనూ అధికారుల సోదాలు**

**తుంగతుర్తి: వాస్తవం**





ప్రభుత్వ బాధ్యతను వ్యాపారంగా మార్చుకున్న ఓ గ్రామ కార్యదర్శి పాపం పండింది. కొత్త ఇంటికి నంబర్ కేటాయించేందుకు తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని లంచం డిమాండ్ చేసిన తుంగతుర్తి మండలం గానుగుబండ పంచాయతీ కార్యదర్శి బరపటి కృష్ణ.. శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు.అసలేం జరిగింది? గానుగుబండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తాను కొత్తగా నిర్మించుకున్న గృహానికి ఇంటి నంబర్ కేటాయించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించారు. అయితే, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను విస్మరించిన కార్యదర్శి కృష్ణ.. "రూ. 6 వేలు ఇస్తే నే పని అవుతుంది, లేదంటే లేదు" అని అధికార దర్పం ప్రదర్శించారు. కార్యదర్శి దుర్బుద్ధిని గ్రహించిన బాధితుడు వెంటనే నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.హ్యాండెడ్‌గా.బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ జగదీశ్ చంద్ర పక్కా వ్యూహం రచించారు. ఇందులో భాగంగా శుక్రవారం బాధితుడి నుంచి రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి కార్యదర్శిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని, అక్రమ ఆస్తులపై ఆరా తీసేందుకు ప్రత్యేక బృందంతో అతని ఇంటిలోనూ సోదాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. నిందితుడిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం అడిగితే 1064 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

వాస్తవం : మరిపెడ



రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని, తన సొంతింటి పంచాయతీ పరిష్కరించుకోలేని కేటీఆర్ జాతీయస్థాయి నాయకులపై విమర్శలు చేయటం హాస్యాస్పదమని కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్ అన్నారు. వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి లపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదుట కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల తెలంగాణ ప్రజలను దోచుకున్న మిమ్మల్ని రాష్ట్ర ప్రజానీకం ఎన్నటికీ క్షమించదన్నారు. తెలంగాణ రాష్ట్రం మీ అయ్య జాగీరు కాదని, మరోసారి మా నాయకులపై చిల్లర మాటలు మాట్లాడితే మీ ఊరుకునే దిలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ రవి నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఐలమల్లు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గంధసిరి బిక్షపతి, దేవరశెట్టి లక్ష్మి నారాయణ, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాసిపంగు రవికాంత్,రవి నాయక్,సర్వర్ పాషా,రమేష్,భుక్య వెంకన్న నాయక్,భుక్య నెహ్రూ నాయక్,వల్లెపు లింగన్న, సోమచంద్రయ్య,సర్పంచ్ భద్రు నాయక్ యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల ఉప అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్,మరిపెడ మండల కోఆర్డినేటర్ ఐవైసీ వెంకట్ సాయి,బానోతు వెంకన్న, ఇస్లావత్ తిరుపతి,చిన్న,వంశీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ సమావేశం

## సర్పంచ్ అంగోత్ రవినాయక్

**వాస్తవం : అంతర్గం**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అంగోత్ రావినాయక్ పాల్గొనడం జరిగింది .అనంతరం సర్పంచ్ రవినాయక్ చేతుల మీదుగా పౌష్టిక ఆహారం ,కోడిగుడ్లను పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు.అనంతరం కిశోర బాలబాలికలకు అంగన్వాడి కేంద్ర పాఠశాల యూనిఫార్మ్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవినాయక్‌లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో జరిగే 3-6 సంవత్సరల పిల్లలకు టి హెచ్ ఆర్ పంపిణీ గురించి తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిరోధక టీకాల గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు పిల్లల అభివృద్ధి ,పెరుగుదలకు, పిల్లల గూర్చి, వారికి అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే బాలామృతం గూర్చి ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. వారికి ఇంటి వద్ద అదనపు ఆహార ఇవ్వాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అంగోత్ రవినాయక్ ,ఉపసర్పంచ్ ఉష, వార్డు సభ్యు లను అంగన్వాడి టీచర్ గర్మిళ్ల కృష్ణవేణి, ఆయలు సన్మానించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవినాయక్, ఉప సర్పంచ్ ఉష,వార్డు సభ్యులు బాణాల శ్రీకాంత్, మాడ అనిల్ రెడ్డి, రజిత, అనూష, జయంతి, పంచాయతీ అంకం రవి, అంగన్వాడి టీచర్ గర్మిళ్ల కృష్ణవేణి,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం పుష్ప,, సి ఏ శ్రీలత,కిశోర పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కొండంత అండగా కల్యాణ లక్ష్మీ పథకం

## కల్యాణ లక్ష్మీపథకం ద్వారా లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వాస్తవం:ధర్మసాగర్

పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు.గురువారం ధర్మసాగర్ ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధర్మసాగ ర్ మండలానికి సంబంధించిన 29మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 29 లక్షల విలువగల చెక్కులను,22మంది సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు 9 లక్షల 55వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ల నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి చెందాలని,ఆ రకంగా మనందరం కలిసి పని చేద్దాం అని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షమపైన, మహిళా సంక్షమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ షాపులద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు.ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ గ్రామాల వారిగా సమీక్షలు చేస్తూ ఎక్కడైనా సమస్యలుంటే వాటన్నిటిని కూడా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం కాబట్టే ఇవాళ మొదటి స్థానంలో నిలిచామని ఇది చాలా సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలతో శారీరక దారుఢ్యం

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## సర్దాపూర్ 17వ బెటాలియన్‌లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందించి అభినందనలు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

క్రీడలు స్నేహభావంతో శారీరక దారుఢ్యానికి దోహద పడుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు మూడురోజులుగా కొనసాగుతున్నాయి. 100,200,400,800,5 కిలోమీటర్ల పరుగు పందెం ,క్రికెట్,వాలీబాల్,షెటిల్,క్యారం,చెస్ పోటీలు నిర్వహించారు.శుక్రవారం ముగింపు పోటీలు నిర్వహించగా,ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం,టగ్ ఆఫ్ వార్ పోటీలను జిల్లా ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్ తో కలిసి ప్రారంభించారు.100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి తిరుపతి, రెండో బహుమతి శ్రీహరి, మూడో బహుమతి సురేష్ నిలిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో కంపెనీ ఏ జట్టు, ఎస్ డిఆర్ఎఫ్ జట్లు రెండు రౌండ్లలో హెూరాహెూరీగా తలపడ్డాయి. రెండు రౌండ్లలో ఎస్డీఆర్ఎఫ్ జట్టు మంచి టీం వర్క్, సరైన పట్టుతో విజయం సాధించింది. విజేతలకు ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ బహుమతులు అందజేసి,అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ...వార్షిక క్రీడలు రోజువారి ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉద్యోగుల అందరి మధ్య స్నేహభావం, జట్టుగా ఎలా గెలుపు సాధించాలి అనే విషయాలకు దోహదం చేస్తాయని తెలిపారు.ఆటలతో శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఫిట్ నెస్ ఎంత కీలకమో ఆటలు ఆడడం ద్వారా తెలుస్తుందని, రోజు యోగా, వ్యాయామం, నడక ఏదైనా తప్పనిసరిగా చేయాలని సూచించారు. తాను 2019లో ఐపీఎస్ గా ఎంపిక అయి శిక్షణ తీసుకున్నాని, ఇక్కడ ఉన్న అందరినీ చూస్తే తాను నేర్చుకున్న అంశాలు అన్ని గుర్తుకువస్తున్నాయని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఫిట్ నెస్, క్రమశిక్షణ, తదితర అంశాలు నిత్య జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం, డ్రెస్ కోడ్ అనేది క్రమశిక్షణ, సేవ భావం, ప్రజల భద్రతకు తాము ఉన్నామనే భావన కలిగిస్తుందని తెలిపారు. బెటాలియన్, ఎస్ డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు వచ్చినప్పుడు బాధితుల రక్షణ, సురక్షత ప్రాంతాలకు తరలింపు, ఎన్నికల బందోబస్తు, జాతరల వద్ద ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని ఇన్ ఛార్జ్ కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సురేష్, ఆర్ఐ లు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాం రావు, రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.








జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# నిరుద్యోగులపై బీఆర్ఎస్‌ది కపట ప్రేమ

## పదేళ్లు వంచించిన చరిత్ర



**లీకేజీలతో లక్షలాదిమంది నిరుద్యోగుల ఉసురుతీసింది బీఆర్ఎస్‌కాదా?**

**వారి మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది**

**అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా?**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ భర్తీ విషయంలో పారదర్శతకే పెద్దపీట వేశాం**

**నా మాటలను కావాలనే వక్రీకరణ,దుష్ప్రచారం**

**ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

"నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు.

**వాస్తవం:హైదరాబాద్:**

నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్ల నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా…? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా…? అని ప్రశ్నించారు. అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా…? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో! అని మంత్రి శ్రీధర్ సవాల్ విసిరారు. టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే… కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా?అని ప్రశ్నించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు…? అని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. మేము అధికారం లోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్‌గా' తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి…. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే… మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా…? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా…? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్ అని హితవు పలికారు. నేను శాసన మండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ… నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు… మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం అని వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే… మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగం లోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. 'జాబ్ క్యాలెండర్ల విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని మంత్రి దుద్దిళ్ల తెలిపారు. నేను ఒక్కటే చెబుతున్నా…. మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది. మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఉచిలో చిక్కి.. వారి రాజకీయ క్రీనీడలో భాగస్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు లాఠీ-ఛార్జా?

**కేటీఆర్ మండిపాటు**

**వాస్తవం:హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గురువారం నిరుద్యోగ విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు నిరుద్యోగులను దారుణంగా తిడుతూ.. ఘోరంగా లాఠీ చార్జి చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మనూ విద్యార్థులతో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తమని చెప్పి ఎందుకు రాహుల్ గాంధీ ఫోజు కొట్టిండని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ఉద్యోగాలేవని నిలదీశారు. రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట ముచ్చట పెట్టి ఉద్యోగాల పేరుతో మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ అంశం పైన స్పందించి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఈరోజు విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో బట్టల దుకాణం, సినిమా థియేటర్ ప్రారంభోత్సవానికి రేవంత్ రెడ్డి పోతున్నాడని విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషనులు తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి



నుంచి ఆరేడు పోలీస్ స్టేషన్లు తిప్పి విద్యార్థులను నిరుద్యోగ యువకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్సీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

# జూబ్లీహిల్స్ శాసనసభ్యులు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శనగర్‌లో జరిగిన మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వి.నవీన్ యాదవ్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే ఇచ్చి వారికి హృదయపూర్వక 61 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన రష్మీ పెరుమాళ్



**వాస్తవం:గజ్వేల్ ఆర్ సి :** సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రష్మీ పెరుమాళ్ ఐపిఎస్. శుక్రవారం నాడు ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నర సింహులు, హుస్నాబాద్ ఏసిపి సదానందం, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది, అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్‌ని కలసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్లు, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# టికెట్ల ధరల పెంపుపై ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేసింది. పెద్ద సినిమాల సమయంలో తెలివిగా ఎందుకు మెమోలు జారీ చేస్తున్నా రని జీపీని ప్రశ్నించింది. 'ఇటీవల టికెట్ల ధరలు పెంచబోమని సంబంధిత మంత్రి స్వయంగా ప్రకటించారు. అయినా పదే పదే టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తు న్నారు. టికెట్ రేట్ల మెమో గురించి విచారణ జరగటం ఇది మొదటిసారి కాదు.. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన తీరు మారడం లేదు. 20 సంవత్సరాల క్రితం హైదరాబాద్ మొత్తం ఒకే టికెట్ ధర ఉండేది, కానీ ఇప్పుడు ప్రతిసారి టికెట్ ధరలు పెంచుతూ పోతున్నారు. దీనికి వల్ల సామాన్యులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. మేము కూడా సినిమాలకు వెళ్లాం.. మాకూ టికెట్ ధరలు తెలుసు' అంటూ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.విచారణ అనంతరం 'రాజా సాబ్' సినిమా నిర్మాతలకు హైకోర్టు షాక్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన టికెట్ రేట్ల పెంపు మెమోను సస్పెండ్ చేసింది. పాత రేట్లకే వసూలు చేయాలని ఆదేశించింది. జీవో నంబర్ 120 ప్రకారం 350లోపే సినిమా టికెట్ ఉండాలని స్పష్టం చేసింది. ఇకపై సినిమా టికెట్ రేట్లు పెంచుతూ మెమోలు ఇవ్వొద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని సింగిల్ బెంచ్ ధర్మాసనం ఆదేశించింది.

# నూతన డిసీపీని సన్మానించిన జయంతి ఉత్సవాల కమిటీ

**వాస్తవం : రాజేంద్రనగర్**



రాజేంద్రనగర్ జోన్ నూతన డీసీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీనివాస్‌ను రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. శుక్రవారం ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు ఎల్లకాడి సూర్యం, జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్, ఎల్ల కాడి చంద్రశేఖర్, సుమన్, గౌతం పాల్గొన్నారు.

జీవించి ఉన్న మేక నుంచి

# రక్తం సేకరణ

కేసు నమోదు

**మేడ్చల్, జనవరి 9:**

జంతువుల నుంచి రక్తం సేకరణ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వాణి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మూగజీవుల నుంచి రక్తం తీసేందుకు ఎలాంటి అనుమతి పొందలేదని పోలీసులు గుర్తించారు. సోను మటన్ అండ్ చికెన్ షాప్‌పై బీఎన్ఎస్ 223తో పాటు ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ ఆఫ్ యానిమల్స్ యాక్ట్ (పీసీఏఏ) కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ వ్యవహారంపై వెటర్నరీ అధికారులు ఇచ్చిన నివేదికను జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు.కాగా.. సోను మటన్ షాప్‌లో జీవించి ఉన్న మేక నుంచి రక్తం సేకరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈనెల 4న నాగారంలోని సోను మటన్ షాపుపై కీసర పోలీసులు దాడులు చేయగా.. 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. మేకల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ 'గోట్ బ్లడ్ మాఫియా' ఎలాంటి వైద్య ప్రమాణాలూ పాటించకుండా మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం సేకరించి, దాన్ని ప్లేట్‌లెట్ల తయారీకి తరలిస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

డీజీపీ శివధర్‌రెడ్డికి

# హైకోర్టులో ఊరట

డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం



తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

**హైదరాబాద్, జనవరి 9:**


తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# కూచారంలో శానిటేషన్ డ్రైవ్



**వాస్తవం:మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో శుక్రవారం స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు గుజ్జ రఘు తెలిపారు.సర్పంచ్ చిత్ర,ఉప సర్పంచ్ ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులతో వీధి వీధినా పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.గ్రామంలోని ప్రతి వార్డులో పర్యటిస్తూ చెత్తాచెదారం పేరుకుపోకుండా తగు చర్యలు తీసుకున్నారు.పారిశుధ్య కార్మికులతో మురుగు కాలువల్లో నీరు నిలవకుండా పూర్తిస్థాయిలో వ్యర్థాలను తొలగించారు. అనంతరం సీజనల్ వ్యాధులు రాకుండా దోమల నివారణకు ప్రతి గల్లీలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,నూతన పాలకవర్గం సభ్యులు,పారిశుధ్య కార్మికులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుడు మిస్సింగు



**మేడిపల్లి :వాస్తవం :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కేశవ నగర్ నివసించే ఎర్రోజు సుభాషిని భర్త ఎర్రోజు వెంకటేశ్వర్లు వయసు 66 సంవత్సరాలు తేదీ: 26/12/2025 నాడు ఉదయం 10 గంటలకు ఇంట్లో నుండి షాప్‌కి వెళ్లి వస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు ఈ విషయంపై భార్య సుభాషిని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. కావున పై వ్యక్తి ఎవరికైనా ఎక్కడైనా కనపడిన చో మేడిపల్లి పిఎస్ కి సమాచారం ఇవ్వగలరని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

### ఈ నెలాఖరు నాటికి కొడవటం శ్రీ లక్ష్మనరసింహస్వామి

# దేవాలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**


**జయశంకర్ భూపాలపల్లి : వాస్తవం**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, దేవాదాయ,విద్యుత్,పంచాయతీరాజ్,ఆర్అండ్‌బి,ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు శాఖల అధికారులతో శుక్రవారం దేవాలయ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 12వ తేదీలోగా అందజేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే చేపట్టిన పనులకు సంబంధించిన ఎంబి రికార్డును ఈ నెల 19వ తేదీలోగా పూర్తి చేయాలని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సమీక్షకు ముందు దేవాలయ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై అధికారులకు పలు సూచనలు చేశారు.వచ్చే నెలలో దేవాలయానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉందని, ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈఈకి సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు పనుల కొరకు ప్రతి పాదనలు, పూర్తి అయిన పనులకు ఎంబి రికార్డులను అందచేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, పిర్ ఎస్ఈ చక్రవర్తి, దేవాదాయశాఖ ఈఈ దుర్గ ప్రసాద్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎఫ్డిఓ అప్పలకొండ, తహసీల్దార్ శ్వేతా, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క క్లిక్ మీ జీవితాన్నే మార్చేస్తుంది

## ఏపీకే ఫైల్స్‌తో జరభద్రం

**వాస్తవం : రాజేంద్రనగర్**



కామన్ మ్యాన్ అయినా మినిస్టర్లు, అధికారులు అయినా ఏమాత్రం ఆదమరిచి స్మార్ట్ ఫోన్లో చేసే ఒక్క క్లిక్ వారి జీవితాలను తలక్రిందులు చేస్తుంది.భద్రంగా దాచుకున్న బ్యాంకులో నగదు,మన వ్యక్తిగత సమాచారం మాయమవడం ఖాయం.సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పంతాలతో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి వారి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేయడానికి వాట్సాప్ లో నకిలీ ఏపీకే ఫైల్లను పంపుతున్నారు.ఆర్టీవో,పరివాహన్ శాఖ, ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులు,కస్టమర్ కేర్,ఐటీ, ఎల్ఐసి లోన్లు ఇలా పలు డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన అధికారిక నోటీసులుగా నమ్మించి నకిలీ ఏపీకే ఫైల్లను పంపుతున్నారు. ఏమాత్రం ఆదమరిచి ఆ ఏపీకే ఫైల్లను ఇన్స్టాల్ చేస్తే అంతే సంగతులు. హ్యాకర్లు ఫోన్లను నియంత్రించి వ్యక్తిగత డేటాను దొంగలించే ప్రమాదం ఉంది. వాట్సాప్‌లో లేదా ఇతర మెసేజింగ్ యాప్ లలో వచ్చే గుర్తుతెలియని ఏపీకే ఫైల్స్ లింకులను ఎట్టి పరిస్థితులలో క్లిక్ లేదా డౌన్లోడ్ చేయవద్దని పోలీసులు, ఐటీ నిపుణులు సూచిస్తున్నారు. ఎల్లప్పుడూ గూగుల్ ప్లే స్టోర్, ఐఫోన్ అయితే ఆప్ స్టోర్ నుండి మాత్రమే యాప్ లను ఇన్స్టాల్ చేయాలని తెలుపుతున్నారు. ఫైల్స్ పంపిన ఉద్దేశాన్ని, విశ్వసనీయతను ముందుగా నిర్ధారించుకోవాలని ఆన్లైన్ భద్రతా చిట్కాలను పాటించాలనిప్రజలనుకోరుతున్నారు.

# జగదేవపూర్ నూతన ఎంపిడిఓగా వేణుగోపాల్ రెడ్డి



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ ఎంపీడీవోగా పి వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. వారికి గతంలో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ వర్మ,ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డికి నూతనంగా బాధ్యతలు అప్పగించగా వారిని కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ ఖాజా మొయినుద్దీన్, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు శైలజ, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇ జి.ఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



**వాస్తవం : మద్నూర్**

మద్నూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అహం కారపూరితంగా అవమానకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. వారు మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యానికి మార్గదర్శకులైన రాహుల్ గాంధీ పై అలాగే ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి పై ఇలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తండ్రికి తలకొరివి పట్టిన కూతురు



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కామల్ల రామయ్య గురువారం ఆకాల మరణం చెందారు.రామయ్యకు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. వారసులు లేకపోవడం వల్ల పెద్ద కూతురు తండ్రి తలకొరివి పట్టి అంత్యక్రియలు పూర్తి చేసింది.బాపు అంటూ కూతుర్ల రోదించిన తీరు చూపర్లను కంట తడి పెట్టించింది. అలాగే సర్పంచుల పురం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కొండపోచమ్మ మాజీ ఉపేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి నాచారం దేవాలయం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, స్థానిక సర్పంచ్ రజిత, ఉప సర్పంచ్ లు శ్రీనివాసరెడ్డి గణేష్, సిపిఐ నాయకుడు దయానంద్ రెడ్డి పలువురు నేతలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం

### ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు

# దొమ్మాట కళాకారుడు

**వాస్తవం : దౌల్తాబాద్**



ఢిల్లీలో జరిగే జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో డప్పు ప్రదర్శన ఇచ్చేందుకు మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు దేవి గారి ఆనంద్ కు అవకాశం లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని నాగపూర్ సౌత్ సెంట్రల్ కల్చర్ జోన్ నుండి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత అందే (అంగడి) భాస్కర్ నేతృత్వంలో ఆహ్వానం అందినట్లు తెలిపారు. ప్రముఖులు పాల్గొనే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కళాకారుల్లో తెలంగాణ నుంచి నాకు అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు.

# టీచర్ల టెట్ పరీక్షను రద్దు చేయాలి

### పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి

వాస్తవం : సిరిసిల్ల




ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను రద్దు చేయాలని జాక్టో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన సమయంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాక్టో నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల,, విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నారని, సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాక్టో ప్రతినిధులు దాసరి రవీందర్, పాతూరి మహేందర్ రెడ్డి, పాకాల శంకర్ గౌడ్, కోల సరిత, కుమ్మరి మల్లేశం, హజ్ నాయక్, తోకల సంధ్యారాణి, ఆకుల శ్రీహరి, తడిగొప్పుల సాంబయ్య, జింగిటి సమ్మయ్య, మిట్టపల్లి లక్ష్మనారాయణ, వేల్పుల మంజులత, తొర్రికొండ సువర్ణ, ప్రసన్న, శ్రీలత, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో

# హుండీ ఆదాయం లెక్కింపు



వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 1,08,10, 394/- (ఒక కోటి ఎనిమిది లక్షల పది వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు) నగదు రూపంలో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం--32 గ్రాములు, మిశ్రమ వెండి -- 3 కిలోల 100 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి, ఆలయ ఇన్‌చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం అత్తను చంపిన అల్లుడు అరెస్ట్

### గజ్వేల్ ఏసిపి నర్సింలు

### హత్యకు సహకరించిన ఎనిమిది మంది అరెస్ట్

### కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లిలో దారుణం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాములమ్మ రాజీవ్ రహదారి పక్కన హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంది. రాములమ్మ తన కూతురునీ ములుగు మండలం తునికిబొల్లారం గ్రామానికి చెందిన జీవన్ రెడ్డితో వివాహం జరిపించిందని కుకునూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు తెలిపారు. రాములమ్మ పేరిట ఉన్న రెండెకరాల భూమి కోసం చిన్నల్లుడు జీవన్ రెడ్డితో తరచూ గొడవలు జరుగుతుండేవి అని తెలిపారు. తాను చనిపోయిన తర్వాత భూమిని తీసుకోండి అని రాములమ్మ అల్లుడితో తేల్చి చెప్పినట్లుగా తెలిసింది. అదేకాక కరోనా సమయంలో జీవన్ రెడ్డి ఉద్యోగం కోల్పోయి ఆర్థికంగా చికితిల పడ్డాడు. ఇక అత్త భూమినే నా సమస్యలు తీరుస్తుంది అని జీవన్ రెడ్డి భావించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న అల్లుడు మొదట రాములమ్మ ఉంటున్న నివాసాన్నికి నిం పు పెట్టాడు. అందులో నుండి రాములమ్మ రక్షంపండింది. అయితే ఎవరో లారీ డ్రైవర్లు తగులబెట్టారని అనుకునేలా చేశాడు జీవన్ రెడ్డి. ఇక అప్పుడు జీవన్ రెడ్డి మీద ఎవరికి అనుమానం రాలేదు. అయితే ఎలాగైనా చంపాలని తలిచిన నిందితుడు మంగళవారం రోజున పథకం ప్రకారం తనతో మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి అత్తవారి ఇంటికి ముందు ద్వారం ద్వారా వెళ్ళాడు. అక్కడే చాయి త్రాగి ముందు డోర్ ను మూసివేసి రాములమ్మను టవల్ మెడకు బిగించి హత్య చేసి వెనుకాల డోర్ నుండి నిందితుడు జీవన్ రెడ్డి, తనతో వచ్చిన వ్యక్తులు పరారైనట్లుగా ఏసిపి తెలిపారు. అయితే నిందితుడు వెనకాల నుండి వెళ్ళిపోయిన విషయం సీసీ టీవీ లో రికార్డ్ అయ్యింది. తనతో వచ్చిన వారి చెప్పులను, హెల్మెట్ ను సైతం గుమ్మం ముందే వదిలి వెళ్ళాడని ఏసిపి నర్సింలు తెలిపారు. అయితే హత్యకు సహకరించిన వారితో పాటు మొత్తం ఎనిమిది మంది వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ చేస్తున్నట్లుగా ఏసిపి తెలిపారు.

# రహదారి భద్రత అవగాహన ర్యాలీ



వాస్తవం : మంథని

శుక్రవారం ఉదయం న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో, జిడికే-2 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో పాటు రామగిరి, ముత్తారం, మంథని పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్సైలతో కలిసి రహదారి భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. మంథని అంబేద్కర్ చౌక్ లో న్యాయవాదులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రజలకు రహదారి భద్రత ప్రతిజ్ఞను కూడా చేయించడమైనది. ఈ కార్యక్రమంలో మంథని అదనపు జె ఎఫ్ సి ఎమ్ సుధారాణి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల

# ఐదవ రోజు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ




పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో గాయత్రి కళాశాల ఎన్ఎస్ఎస్ ఐదవరోజు శిబిరంలో భాగంగా ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదం వైపు నెట్టుతున్నాయని నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని నేడు యువత చాలా మంది మద్యం తాగి మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వారి వల్ల 18 నుండి 45 సంవత్సరాలు ఉన్నవారు ప్రతి సంవత్సరం కొన్ని వేలాదిమంది క్షతగాత్రులు అవుతున్నారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం వల్ల 60% మన ప్రాణాలు రక్షించుకోవచ్చు అని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని ముందు వచ్చే పెద్ద వాహనాలను ఓవర్టేక్ చేయరాదని జీబ్రా లైన్స్ గమనించి పాదచారులను గమనిస్తూ జాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపాలని సూచించారు. ఈ విషయాలు గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. తర్వాత జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిథులు రంగారావు, మధు మొక్కలు నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ. శారద ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్, ఉపాధ్యాయులు ఆమని, కుమార్, రాజ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

### రోడ్డుపై గుంతలను పూడ్చిన సర్పంచ్



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో రహదారులపై ఏర్పడిన గుంతలపై మట్టి పోసి చదును చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిని వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టామని తెలిపారు. సర్పంచ్ చొరవతో సమస్యకు తక్షణ పరిష్కారం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రాహుల్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

వాస్తవం : చర్ల





మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, పండుగ విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే రాహుల్ విద్యాలయం మహిళా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అదే విధంగా మహిళా ఉపాధ్యాయులు అందరూ సంక్రాంతి సంప్రదాయ వంటకాలు అయిన అరిసెలు, చక్కర పొంగలి ఎంతో ఉత్సాహంగా పాఠశాల ప్రాంగణంలో తయారుచేసి సంబరాలు జరుపుకున్నారు.. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా వేడుకలు నిర్వహించడం జరిగింది... ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను,ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి. ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ, పాఠశాల ఈడి టివిపిసి శాస్త్రి, కొసరాజు హరి చరణ్ ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు, ఏం వి ఎల్ నరసింహ రావు లు అభినందించారు.

### ఒకసారి అవకాశం ఇవ్వండి

# రిజర్వేషన్ కలిసొస్తే జడ్పీటీసీగా పోటీ చేస్తా

## పూల వ్యాపారి రమేష్

హత్నూర : వాస్తవం



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసొస్తే జడ్పీటీసీ బరిలో ఉంటానని దౌల్తాబాద్ గ్రామానికి చెం దిన ప్రముఖ పూల వ్యాపారి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా రమేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసొస్తే తాను జడ్పీటీసీ గా పోటీచేస్తా నని తెలిపారు .గత 40 సంవత్సరాల క్రితం తన నాన్న పూల వ్యాపారి గా జీవితం మొదలుపెట్టి గ్రామంలో తలలో నాలుకలా ఉండేవాడని, ఆయన మరణానంతరం తాను అదేవ్యతిని కొనసాగిస్తూ గ్రామంలో అందరితో సత్సంబంధాలు పెం చుకున్నాను అన్నాడు.అదేవిధంగా దౌల్తాబాద్ పట్టణం హత్నూర మండలంలోనే పెద్ద గ్రామం కావున మండల ప్రజలతో కలిసి సత్సంబంధాలు కొనసాగిస్తున్నానని అన్నారు.పూల వ్యాపారిగా మార్కెట్లో ఉన్న అందరితో కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్నానని అందుకే తనం టే మండలంలోని ప్రజలు చాలామంది తనను తన కుటుంబంలో ఒకరిగా గుర్తిస్తారని తెలిపారు.ఈ నేపథ్యంలో ఒక పూల వ్యాపారిగా మండలంలోని అన్ని గ్రామాలతో సంబంధాలు ఉన్న వ్యక్తిగా ఈ ఎన్నికల్లో జడ్పీటీసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. అందుకే హత్నూర మండలంలోని ప్రజలు తనను ఆదరించగలర ని మనవి చేస్తూ రిజర్వేషన్ కలిసొచ్చి జెడ్పీటీసీ గా గెలి పిస్తే హత్నూర మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

## మండల విద్యాధికారి కనకరాజు

వాస్తవం : దౌల్తాబాద్



పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని మండల విద్యాధికారి కనకరాజు సూచించారు.శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బలహీన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పాఠ్యాంశాల బోధనతో పాటు తరచూ పునశ్చరణ తరగతులు,పరీక్ష శిక్షణ నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని,పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. అనంతరం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవ గౌడ్, ఫ్రాన్సిస్ శౌరి తదితరులు పాల్గొన్నారు.

### గుర్రప్పగూడెంలో

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

## నల్లమోతు సిద్ధార్థ



వాస్తవం: మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామములో మిర్యాలగూడ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కరరావు తనయుడు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిదిగా హాజరై టోర్నమెంట్ను ప్రారంబించారు. ఈ సందర్భంగా బ్యాటింగ్ మరియు బౌలింగ్ చేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు అనంతరం క్రీడలు మనిషికి మానసిక ధృడత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు ఈకార్యక్రమములో పాలుట్ల బాబయ్య, మిర్యాల మధుసూదన్, మారుతీ వెంకటరెడ్డి, కర్ర ఇంద్రా రెడ్డి, మోహన్‌దాస్,డి.నాగరాజు,సిలివేరు శంకర్ ఉన్నారు.

# చికిత్స కోసం ఎల్వోసి అందజేత



వాస్తవం : మంథని

మంథని పట్టణానికి చెందిన మిడివెల్లి శ్రీనిధికి వైద్య చికిత్స కొరకు నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 2,50,000 వేల ఎల్వోసి మంజూరు చేయించడం జరిగింది. మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.చికిత్స కోసం 2,50, 000 ఎల్వోసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

### కాటారంలో సీఎం కప్ 2026

# అవగాహన టార్చ్ ర్యాలీ




వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలో సీఎం కప్-2026 అవగాహన కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీను ఘనంగా నిర్వహించారు.యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించడం, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ,మండల,గ్రామస్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఫిజికల్ డైరెక్టర్లు,పీఈటీలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.టార్చ్ ర్యాలీ ద్వారా సీఎం కప్2026 ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం



### అల్లీపూర్-దేవరాంపల్లిలో

# అంగన్వాడీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వాస్తవం : కాటారం**

కాటారం మండలం ఒడిపలవంచ గ్రామపంచాయతీ పరిధిలోని అల్లీపూర్ అంగన్వాడీ సెంటర్, ఎంపీపీఎస్ పాఠశాల, దేవరాంపల్లి ప్రాంతాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ అంగన్వాడీ సెంటర్‌కు చెందిన పిల్లల తల్లులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా చిట్యాల మణిమాల, రెండో విజేతగా కాజీపేట రజిని, మూడో విజేతగా దంద్రు స్వప్న బహుమతులు గెలుచుకున్నారు.అదేవిధంగా దేవరాంపల్లిలో అంగన్వాడీ లబ్ధిదారుల తల్లులు, కిశోర బాలికలు కూడా ముగ్గుల



పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, బాలికల్లో సృజనాత్మకతను ప్రోత్సహించినట్లు నిర్వాహకులు తెలిపారు

# ఈ నెల 21న వేములవాడ రాజన్న కోడెల పంపిణీ

**చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఈ నెల 21న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న దేవాలయానికి చెందిన తిప్పాపూర్‌లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 300 కోడెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని,వారు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్ సైట్ https://rajannasircilla.telanga na. gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారుఆన్ లైన్ లోదరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో ఈ నెల 21 వ తేదీన (బుధవారం) ఉదయం 09.00 గంటలలోగా వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు ఆధార్,పట్టాదారు పాస్ పుస్తకంతో రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ



చేయనున్నామని స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్ సైట్ లో లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని,వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు

### చైనా మాంజ అమ్ముతున్న

# వ్యక్తిపై కేసు నమోదు

**వాస్తవం : అడ్డగూడూరు**



అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజ అమ్ముతున్న వ్యక్తి పై శుక్రవారం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నిమ్మల శ్రీనివాస్ తండ్రి లింగయ్య(40), అను అతను తను నడుపుతు న్న శ్రీనివాస కిరణ దుకాణంలో ఎటువంటి అనుమ తులు లేకుండా ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు సమాచారం రాగా ఎస్ఐ, సిబ్బందితో కలిసి నిందితుడి కిరాణం లో తనిఖీలు నిర్వహించగా నిషేధిత చైనా మాంజా తొమ్మిది బండిలు లభ్యమైనవని ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...చైనా మంజను అమ్మడం గాని నిలువ చేయడం గాని చట్టరీత్య నేరమని, చైనా మాంజ త యారీలో ప్లాస్టిక్ గాజులు ఇతర సింథటిక్ పదార్థాల మిశ్రమం పూతగా ఉంటుంది దీని కారణంగా ద్విచక్ర వాహనాల దారుల మెడలకు, పక్షలకు చుట్టుకుని ప్రమాదాలు తీవ్రంగా జరిగే అవకాశం ఉందని, చైనా మంజాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసు కుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.






# శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పడమే తమ ప్రధాన లక్ష్యం**

**బాలుర కోసం పతంగుల పోటీ**

**పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది**

**మాతృమూర్తుల కోసం నిర్వహించిన రంగవల్లుల పోటీ**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు సంప్రదాయాలు, సంస్కృతి, కుటుంబ విలువలను విద్యార్థులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా మాతృమూర్తుల కోసం నిర్వహించిన రంగవల్లుల పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లులు తమ ప్రతిభను, కళాత్మకతను రంగవల్లుల ద్వారా ప్రదర్శించగా, పాఠశాల ప్రాంగణం రంగులతో నిండిపోయింది. ఈ కార్యక్రమం ద్వారా తల్లులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారికి ఒక వేదిక కల్పించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు తమ ఇళ్లలో తయారు చేసిన రుచికరమైన వంటకాలను తీసుకువచ్చి ప్రదర్శించగా, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు ఆనందంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే బాలుర కోసం ఏర్పాటు చేసిన పతంగుల పోటీ ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు తమ పతంగులతో ఆకాశాన్ని అలంకరించుతూ, పోటీతత్వం



తో పాటు స్నేహభావాన్ని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ ఆటలను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే ప్రయత్నం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక విలువలు, సృజనాత్మకత, కుటుంబ బంధాల ప్రాముఖ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. మొత్తంగా శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరిగిన సంక్రాంతి వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మధుర జ్ఞాపకాలుగా నిలిచాయి.

# విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు.దేశ ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న ఉచిత సైకిళ్లు ప్రతి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అందించడం జరుగుతుందని బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మొకిలే విజేందర్ మాట్లాడుతూ...కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ కుమార్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు, పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని, అలాంటి వారు తమ పిల్లలకు



పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ కుమార్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు, ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారని తెలిపారు.బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,గ్రామపంచాయతీ సర్పంచ్ బోడిగె లావణ్య-అనిల్,రాంరావుపల్లి సర్పంచ్ వాణి-గంగస్వామి,ఉప ఉప సర్పంచ్ స్వామి,బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య,చందు మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు,సీనియర్ నాయకులు చినుముల హనుమయ్య చారి, మట్కం మల్లేశం,బూత్ అధ్యక్షులు గంగిపల్లి మల్లేశం, లక్ష్మ నారాయణ,చర్లపల్లి మహేష్,పల్లి ప్రశాంత్, మారుపాక దేవయ్య,మెకినిపల్లిసురేష్,వేణు గోపాల్, రాజు,వార్డు సభ్యుల,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చందుర్తిలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

వాస్తవం : చందుర్తి

లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి న్యాత నవీన్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతు బాధ్యతాయుత పదవుల్లో ఉన్న నాయకులపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం కెటిఆర్‌కు తగదని మండిపడ్డారు.కెటిఆర్ రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకర మని, ప్రజాసమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే తన వ్యాఖ్యలను ఉపసం



హరించుకుని రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అవాంఛనీయ వ్యాఖ్యలు కొనసాగితే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాల్ రెడ్డి, నాయకులు సంకోజి హరీష్, దారం బాల్ రెడ్డి, పుల్లూరి రాజు, గసికంటి అశోక్, సందెల శేషి కుమార్, మేదర్ జాన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

వాస్తవం : చందుర్తి



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్ ని శుక్రవారం పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..బ్లూ కోల్ట్ సిబ్బంది తమ విధులు నిర్వహిస్తున్న సమయంలో మండలంలోని జోగాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి ని తరలిస్తున్న వాహనం నంబర్ ఎపి 29 యు 9839 టిప్పర్‌ని పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వం అనువతులు లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ హెచ్చరించారు.

## సిపిఐ జాతీయ శత వార్షికోత్సవ

# ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (భద్రాచలం డివిజన్ కార్యదర్శి) కల్లూరి వెంకటేశ్వరరావు**

చర్ల : వాస్తవం

ఖమ్మంలో ఈనెల 18న జరుగు సిపిఐ జాతీయ శతవాసికోత్సవాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం. చర్ల మండలంలోని తిప్పాపురంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షణాది రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది ప్రజలు హాజరుకానునట్లు తెలిపారు వందేళ్ల. సి పి ఐ.సమర చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమరశీల రాజకీయ పరిస్థితులు మతోన్మాద ప్రమాదం పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోనికులను చేసేందుకు ఈ ఉత్సవాల బహిరంగ సభ దోహదపడుతుందన్నారు.ఎస్ ఆర్ మరియు బీ జీ యస్ ఆర్ కళాశాల పై దానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి .5. లక్షల మంది సిపిఐ నాయకులు ప్రజలు .40. కమ్యూనిస్టు దేశాల నుండి ప్రతినిధులుహాజరు అవుతున్నట్లు తెలిపారు. జనవరి 19 నుండి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15 వేల జనసేన హెడ్సెట్ వాలంటరీ కార్యకర్తలు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయావృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారు శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18 జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు జీవి జాతాలు పోస్టర్లు కరపత్రాలు ద్వారా ప్రచారం జరిగిందన్నారు 20న జాతీయ స్థాయి సెమినార్ ఖమ్మంలో ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని. ఈ సెమినార్ కు. అన్ని వామపక్ష జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.సిపిఐ. జాతీయ ప్రధాన కార్యదర్శి. డి. రాజా. సిపిఎం. జాతీయ కార్యదర్శి. ఎం ఏ. బేబీ. వామపక్ష



ల నేతలు దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొనడం ఉన్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్ జరగనుంది అన్నారు . ఈ కార్యక్రమంలో .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి. ముత్యాలరావు. సీనియర్ నాయకులు మండల కార్యవర్గ సభ్యులు. నూప. తిరుపతిరావు. పాలంచ రామారావు. పాలెం సత్యనారాయణ. కోడి రెక్కల రాజారావు. తిప్పాపురం సర్పంచ్. నూప. సునీత. నూప.రాము. పద్దం సింగయ్య. లక్ష్మణ్. రాజు.శంకర్.గంగయ్య. తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్తున్నారా.. మీ ఇల్లు జర భద్రం

### టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు

**వాస్తవం : గోదావరిఖని**

సంక్రాంతి పండుగకు ఊర్లకు మరియు స్వస్థలాలకు వెళ్లేవారు మరియు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర్లకు మరియు ఇతర పనులకై వెళ్తున్న 8వ కాలనీ మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు గోదావరిఖని 2 టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చీ. ప్రసాదరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూచనలు చేశారు. పండుగ సమయంలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున ప్రజలు తమ పిల్లలతో కలిసి స్వస్థలకు లేదా జాతర్లకు వెళ్ళినప్పుడు ఇంట్లో దొంగలు పడే అవకాశం ఉంది. ఊర్లోకి వెళ్తున్న ప్రజలు, సింగరేణి ఉద్యోగులు మీ ఇంటికి తాళం వేసుకొని, తాళం వేసిన విషయం కనబడకుండా డోర్ కర్టెన్ వేసుకోవాలి. ఇంటి ముందు మరియు వెనకాల లైట్లు వేసి ఉంచాలి. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.ఇంట్లో గల విలువైన వస్తువులు అనగా బంగారం, డబ్బులు బీరువాలో దాచి ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరచుకోవాలి లేదా తమ వెంట తీసుకుని వెళ్లాలి. ఊరికి వెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలి. దీనివలన మీ ఇంటిపై పోలీసు వారు ప్రత్యేక నిఘ ఉంచడం జరుగుతుంది. మీ కాలనీలోకి అపరిచితులు, కొత్త వ్యక్తులు మీకు తారసపడినప్పుడు వెంటనే 100 కు డయల్ చేసి చెప్పాలని తెలిపారు. ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళలను చూసి అపరిచిత వ్యక్తులు వారితో మాట్లాడి ఏదైనా ఇంటి అడ్రస్ లేదా ఎవరి వివరాలైన అడిగి మీరు వారితో మాట్లాడుతున్న క్రమంలో ఆదమర్చి ఉన్నప్పుడు మెడలోని బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉంది కాబట్టి కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.




## త్రిబుల్ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్ఐ కృష్ణయ్య



**వాస్తవం : మాడుగులపల్లి**

జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కుక్కడం గ్రామంలో గల కేజీబీవీ పాఠశాల మరియు కళాశాల యందు ఆర్ ఆర్ ఆర్ కార్యక్రమాన్ని ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత నియమాలు,బాధ్యత బాల్యవివాహాలు, ఈవిటీజింగ్,సైబర్ నేరాలు చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల గురించి హెల్మెట్ మరియు సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థినిలకు,వారి తల్లి దండ్రులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ వో వసంత కుమారి,పోలీసు సిబ్బంది,విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు కలిపి సుమారు 300 మంది వరకు పాల్గొనడం జరిగింది.

## పెద్దపల్లి పట్టణంలోనే కోర్టు భవనం నిర్మించాలి

### బైక్ ర్యాలీ నిర్వహించిన న్యాయవాదులు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్తో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కమాన్ చౌరస్తా, అయ్యప్ప టెంపుల్, జెండా చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పెద్దపల్లి మండలం రాఘవాపూర్లో స్థలం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,పెద్దపల్లిలో కావలసినంత ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని,అక్కడే కోర్టు నిర్మాణం జరగాలని డిమాండ్ చేశారు.తాము చేస్తున్న పోరాటం న్యాయవాదుల స్వార్థం గురించి కాదని,న్యాయం కోసం వచ్చే కక్షదారులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామని స్పష్టం చేశారు.పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టు నిర్మించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్స్,న్యాయవాదులు పాల్గొన్నారు.



### సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో

## ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు




**వాస్తవం:రామగిరి**

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గల సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు.పాఠశాల ఆవరణలో రంగు,రంగుల ముగ్గుల వేశారు.అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి,వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు.చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు యాభై మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 1,116రూ. లు,ద్వితీయ బహుమతి 516/-,తృతీయ బహుమతి 316/- లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులుగా విచ్చేసిన బేగంపేట సర్పంచ్ మంథని.చంటి పటేల్ చే ప్రధానం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి,ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్,రంజిత్ రెడ్డి,ఇంచార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కోర్టులో మహిళ న్యాయవాదులకు,

## సిబ్బందికి ముగ్గుల పోటీలు

### క్రికెట్ ప్రాక్టీసింగ్ ప్రారంభం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం న్యాయవాదుల సంఘం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో మహిళ న్యాయవాదులు,కోర్టు సిబ్బందికి ముగ్గుల పోటీలు, పురుష న్యాయవాదులకు క్రికెట్, చెస్, క్యారం, తదితర పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కోర్టు ఆవరణలో మహిళ న్యాయవాదులు ముగ్గులు వేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కోర్టు ప్రక్కన గ్రౌండ్ లో పురుష న్యాయవాదులకు క్రికెట్ ప్రాక్టీసింగ్ జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, పాల్గొనగా, ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళ న్యాయవాదుల పేరులను న్యాయ నిర్ణేతలుగావ్యవహరించిన న్యాయమూర్తులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులు కటకం జనార్దన్,విద్యాసాగర్ రావు,బొజ్జ మహేందర్, శ్రీనివాస్, నాని, బీమా మహేష్ బాబు, కనపర్తి రాజశేఖర్,పద్మ , సుజాత, అన్నపూర్ణ, సరిత ,అపర్ణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# ప్రత్యక్ష అనుభవంతో విద్యార్థులకు మేలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పీఎంశ్రీ కింద టైడ్స్ కు ఎక్స్ పోజర్ విజిట్**

**ట్రాఫిక్ రూల్స్, వాహనాలు, డ్రైవింగ్ శిక్షణ తదితర అంశాలపై అవగాహన**



**వాస్తవం : తంగళ్ళపల్లి**

ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు భవిష్యత్ జీవితానికి ఎంతో మేలు చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పీఎంశ్రీ కింద తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ స్కిల్స్ (టైడ్స్) కు ఎక్స్ పోజర్ విజిట్కార్యక్రమాన్ని శుక్రవారం సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా టైడ్స్ లో వివిధ రకాల వాహనాలు, రెండు, నాలుగు వరుసల రహదారులు, సిమ్యులేటర్ వాహనాలపై లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్, వాహనాల విడిభాగాల పనితీరు, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్న తీరును విద్యార్థులు నేరుగా చూసి ఎంతో అనుభూతి చెందారు. తమకు వచ్చిన సందేహాలను టైడ్స్ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, కో ఆర్డినేటర్లు శైలజ, పద్మజ, వెంకన్న, పాఠశాల హెచ్ఎం శారద, టైడ్స్ బాధ్యులు దురై మురుగన్ తదితరులు ఉన్నారు.

## ప్రగతి సెంట్రల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మన భారతీయ సాంప్రదాయం ఎంతో గొప్పది**

**విద్యార్థులకు సంక్రాత్రి పండుగ విశిష్టత గురించి**

**ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ అంబాదాస్**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ప్రగతి సెంట్రల్ స్కూల్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. మన భారతీయ సాంప్రదాయాల్లో ఎంతో ప్రత్యేకమైన పండుగ సంక్రాతి పండుగ అని ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ అంబదాస్ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారత దేశం అన్నారు. విద్యార్థి తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో హిందువులు, ముస్లింలు, మార్వాడిను పాల్గొని సాంస్కృతీ సాంప్రదాయాలు తెలిపే విదంగా ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి చైర్మన్ అంబాదాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బోగి పండుగ, బొమ్మరిల్లు వాటి మీద విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. అందమైన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మ జ్యోతి, ప్రిన్సిపాల్ రహమాత్, నర్సింలు, లక్షణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఐఎంకు అనుకూలంగా డీలిమిటేషన్

**ఏకపక్షంగా జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన**

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



**వాస్తవం : రాజేంద్రనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఇష్టాఅయిష్టాలతో పని లేకుండా ఎంఐఎంకు అనుకూలంగా జిహెచ్ఎంసి డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టిందని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం కాటేదాన్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన జిహెచ్ఎంసి డీలిమిటేషన్ ప్రక్రియను మేము మొదటి నుండీ వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రిలిమినరీ నోటిఫికేషన్ వచ్చినప్పటినుండి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. ఈ డీలిమిటేషన్ ప్రక్రియతో ఈ నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఏకపక్షంగా, కుట్రపూరితంగా తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం ఎంఐఎం పార్టీకి ఈ మహా నగరాన్ని ధారాదత్తం చేసే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలార్దేవ్పల్లి డివిజన్ ప్రాంతాన్ని రెండు డివిజన్లు గా విభజించారని మండిపడ్డారు. అంతేకాకుండా శంషాబాద్, బండ్లగూడ, నార్సింగ్ ప్రాంతాలను రెండుగా విభజిస్తూ పరిపాలన సౌలభ్యాన్ని తుంగలో తొక్కారని అన్నారు. సైబరాబాద్ లో ఉన్న రాజేంద్రనగర్ ని హైదరాబాదులో కలపడం ప్రభుత్వ కుట్ర పూరిత నిర్ణయానికి నిదర్శనమని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్లో చేరానని చెప్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మౌనం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. నియోజకవర్గ సమస్యలను ఏనాడు శాసనసభలో ఎమ్మెల్యే చర్చించిన పాపాన పోలేదని ఆరోపణలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రాంతాన్ని కుట్రపూరిత రాజకీయాలనుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బాన్సువాడలో "మన తెలంగాణ" క్యాలెండర్**

## ఆవిష్కరించిన ప్రముఖ వ్యాపారవేత్త



**బాన్సువాడ : వాస్తవం**

పట్టణంలో శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త నాగుల గామ వెంకన్న గుప్త " మన తెలంగాణ" పేపర్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తలను వెలుగులోకి తీసుకొస్తున్న పత్రికలు సమాజానికి ఎంతగానో ఉపయోగకరంగా మారుతున్నాయన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం పత్రికలలో పనిచేస్తున్న వారు వార్తలను ఎప్పటికప్పుడు పేపర్లు, మీడియా ద్వారా అందజేశారని అభినందించారు. నలుమూలల జరుగుతున్న వార్తలను ఎప్పటికప్పుడు పాఠకులకు చేరవేస్తున్నారని,ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు మీడియా పనిచేస్తున్నాయన్నారు. పత్రికల్లో పనిచేస్తున్న వారికి, యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుల గామ నిఖిల్, బాన్సువాడ స్టాపర్ గుండబా శ్రీనివాస్, పెద్ద కొడప్ గల్ రిపోర్టర్ రూప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**శంకరపట్నం : వాస్తవం**

ఖమ్మంలో ఈ నెల 18 న నిర్వహించనున్న సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సీపీఐ బహిరంగ సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు అమర్జిత్ కౌర్, బి.కే. కాంగో, రామకృష్ణ పాండే, అనీరాజా, గిరీష్ శర్మ, కె. ప్రకాష్,కుమార్, సందోష్ కుమార్, ఎంపీ సంజీవ్ కుమార్, పల్ల వెంకటరెడ్డి, కే. రామకృష్ణ, పల్లబ్ సేన్ గుప్తా, జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ హాజరవుతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు శంకరపట్నం మండలంలోని కార్మికులు, సీపీఐ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రేగుల కుమార్, బాదుల్లా, గోదారి లక్ష్మణ్, మోతే రాజయ్య, డీజే రాములు, కనకయ్య, రాజు, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షలు
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## పార్టీ ఆదేశిస్తే 16 వార్డ్ నుండి పోటీ

వాస్తవం : అందోల్



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 16వ వార్డు నుండి పార్టీ ఆదేశిస్తే తప్పకుండా పోటీ చేస్తానని కాంగ్రెస్ నాయకులు పట్లో ళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి వార్డుకు సేవలు చేస్తూనే ఉన్నామని ఆ సేవలు గుర్తించి పార్టీ టికెట్ ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల మా కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తుందని ఆయన తెలిపారు.వార్డు ప్రజలు కూడా ఏ సమస్య వచ్చినా తమను సంప్రదిస్తున్నారని వారి బాగోగుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆ యన ఈ సందర్భంగా తెలిపారు. మా వార్డు ప్రజలు కోరిన విధంగానే 16వ వార్డు వార్డ్ నుండి పోటీ చేస్తా నని ఆయన తెలియపరిచారు.

## శ్రీ గోదా అమ్మవారికి సారె సమర్పణ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

స్థానిక ఎల్లారెడ్డి పేట మండల కేంద్రం లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ధనుర్మాసం .భాగంగా తేదీ 10:01:2026 శనివారం రోజున ఉదయం 08:00 గంటలనుండి గోదా కళ్యాణం సందర్భంగా శ్రీ గోదా అమ్మవారికి సరే సమర్పణ మరియు నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి పేట పుర వీధుల గుండా నిర్వహిస్తున్నాం కావున ఇట్టి మహోత్సవానికి స్థానిక మహిళలు, భక్తులు, చిన్నారులు మరియు అయ్యప్ప స్వామి భక్తులు ప్రతి హిందూ బంధువులు అంతా కలిసి విజయ ప్రదం చేయాలని ఆశిస్తున్నాం.తేదీ 12:01:2026 సోమవారం రోజున ఉదయం 11:00 గంటలకు అంగరంగ వైభవంగా శ్రీ గోదా కళ్యాణం జరుగుతుంది కావున భగవత్ భక్తులంతా కళ్యాణానికి విచ్చేసి స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి అనుగ్రహాన్ని పొందగలరు.

### కూచారం కస్తూరిబా పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

**తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి**

వాస్తవం : మనోహరాబాద్



మనోహరాబాద్ మండల్ కూచారం గ్రామంలోనికస్తూరిబా పాఠశాలను తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భా గంగా విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను,వంటగదిని పరిశీలించారు.విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకొని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆర్డీవో జయచందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అనంతరం వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు.విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కి సూచించారు.

# కాంగ్రెస్ సర్కారుతో పేదల సొంతింటి కల సాకారం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ





పెద్దపల్లి పట్టణంలోని 13,14,32,33 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ,శంకుస్థాపనలు చేసి వారికి ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నా రని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎ.ఈ.,మున్సిపల్ అధికారులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు, పాల్గొన్నారు.

# బిఎడ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన అధ్యాపకులు**

**వాస్తవం : బోధన్:**



బోధన్ పట్టణంలోని బి.ఎడ్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో అధ్యాపకులు ప్రిన్సిపల్ అప్పలనాయుడు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ నెల 7,8,9 తేదీలలో 53వ రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన విద్యనికేతన్ హై స్కూల్, కామారెడ్డిలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందూర్ బి.ఎడ్ కాలేజీకి చెందిన విద్యార్థినులు ప్రవళిక, వెన్నెల పాల్గొని తమ (సుస్థిర అభివృద్ధి లక్ష్యలు)" ప్రాజెక్ట్ తో విశేష ప్రతిభ కనబరిచారు.ఈ విభాగంలో వీరు విజేతలుగా నిలిచి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డిచే ప్రశంసా పత్రం, మెమెంటో,బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను మరియు గైడ్ అవినాష్ ని అభినందిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ అప్పల నాయుడు మాట్లాడుతూ పరఅబశ్రీశ్రీ?యావరణ పరిరక్షణ భవిష్యత్తు తరాల మనుగడకు చాలా అవసరం అని అది మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ఈ విజయానికి ప్రాజెక్ట్ లో కృషి చేసిన విద్యార్థినుల పట్టుదల,అధ్యాపకుల మార్గదర్శకత్వం, కళాశాల సిబ్బందుల సహకారం కారణమని తెలిపారు. జాతీయ స్థాయిలో విజయం సాధించిన ప్రవళిక,వెన్నెలలకు ఇందూరు కాలేజీ మేనేజ్మెంట్ కృష్ణ రావు,ప్రదీప్ రెడ్డి అధ్యాపకులు మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ గెలుపునకు సన్నాహక సమావేశం

వాస్తవం : వేములవాడ





మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ నాయకులతో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడు తూ.. .సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ అనే పద్ధతి ద్వారా కౌన్సిల్ అభ్యర్థులను నిలబెట్టి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.రాష్ట్రం లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను ప్రజలుగెలిపించారని,మున్సిపల్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,వేములవాడ పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ఆశీర్వదించి భ్యర్థులను గెలించాలని విజ్ఞప్తి చేశారు.గతం లో ఎన్నడు లేని విధంగావేములవాడ పట్టణ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ ప్రాజెక్టుకు ఎంపికైన మల్యాల విద్యార్థిని



**వాస్తవం : చందుర్తి**

కామారెడ్డిలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ముష్కం జాహ్నవి ప్రదర్శించిన 'హైడ్రాలిక్ ఫుల్ పంప్ల జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనది. ప్రాజెక్టు తయారీకి కృషి చేసిన పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఝాన్సీని, విద్యార్థిని జాహ్నవిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాలలో వేసిన రంగురంగుల రంగవల్లికలు, చిన్నారుల ప్రత్యేకమైన వేషధారణ అందరిని అలరించాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ... ముందుగా విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ ఆనందం, ఉత్సాహంతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, రాకం రవి, భూజోతి, స్వప్న, మమత, హిమవతి, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్.జి. త్రీ ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఇ అండ్ ఎం)




**వాస్తవం : రామగిరి**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం.తిరుమల రావు అన్నారు .వారు శుక్రవారం జి.యం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఓ.సి.1 డంపు పై నడుస్తున్న 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన సోలార్ ప్లాంట్ ఉత్పత్తి అందుబాటు లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ వివరించారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్,రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య,ఇతర అధికారులు డైరెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని,అందుకు కావలసిన చర్యలను,ప్రణాళికను రూపొందించుకోవాలని,యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని,పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని,పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సోలార్ జనరల్ మేనేజర్ సీతారామం,ఎస్వోటు డైరెక్టర్ వై.విజయ శేఖర బాబు,ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి,ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్,ఏరియా సర్వే ఆఫీసర్ జనార్దనరెడ్డి,ఎస్టేట్స్ అధికారి ఐలయ్య,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత
### ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజినీకాంత్





**వాస్తవం: వేములవాడ**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీలలో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగులతో కూడిన ముగ్గులను వేశారు ఇందులో ఇంటర్మీడియట్ నుండి మొదటి విజేతగా రిషిక, రెండవ విజేతగా అభినయ, దీపిక పాఠశాల స్థాయి నుండి మొదటి విజేత దేవి ప్రియ రెండవ విజేత అర్చనలు ముగ్గుల పోటీలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పైన ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పండగల సందర్భంగా ఇలాంటి బహుముఖ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం ఎస్ఎఫ్ఐకే సాధ్యపడుతుందని తెలిపారు ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ సమాజంలో విద్యార్థినిలపై, మహిళలపై జరుగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలు పోరాటాలు చేస్తూ మహిళలకు రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని పోరాడుతుందని తెలిపారు అనంతరం ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యురాలు మక్కపల్లి పూజ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా విద్యార్థినిలు పాల్గొని రంగురంగులతో కూడిన ముగ్గులను వేశారని మన సాంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండగ యొక్క ఆవశ్యకతను తెలియపరిచేలా ముగ్గులు వేసి విద్యార్థినిలు బహుమతులు గెలుచుకున్నారని విద్యార్థులను అభినందించారు భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్,జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, సాయి భరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు హీనా, సనా, నాగరాణి, సాయి, నివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలక వర్గానికి ఘన సన్మానం

**నర్సాపూర్ : వాస్తవం**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజ నేయులు గౌడ్ హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి పాఠశాలకు తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. పాఠ శాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. అనంతరం సర్పంచి పద్మావతి అశోక్ గౌడ్ మాట్లా డుతూ పాఠశాలలో ఎలాంటి అభివృద్ధి కావాలన్న అందుబాటులో ఉండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కా ర్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచి పద్మావతి అశోక్, గ్రామ కార్యదర్శి రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు రామ కృష్ణ,శ్రీనివాస్ గౌడ్,శేఖర్, అను రాధ, శ్వేత,రాధిక, వాణి,గ్రామ పాలక వర్గం పాల్గొన్నారు.



# పంచాయతీ ముందర నీళ్ల 'పంచాయితీ'



## నిమ్మకు నీరెత్తిన అధికారులు
## నెత్తిన బిందెలెత్తిన మహిళలు

**తుంగతుర్తి : వాస్తవం**

సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల కేంద్రంలోతాగు నీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గత రెండు నెలలుగా చుక్క నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. గత రెండు నెలల నుండి కుళాయిల (నల్లాలు) ద్వారా నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ విషయంపై అధికారులకు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక, దూరంగా ఉన్న వ్యవసాయ బావుల (బోర్ల) వద్ద నుండి బిందెలతో నీళ్లు మోసుకురావాల్సి వస్తోందని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి, తమకు శాశ్వతంగా నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మన్నూరు పూర్ణమ్మ, కటకం ఈశ్వరమ్మ, లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మ, తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రమ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్, తడకమళ్ల సోమయ్య పాల్గొన్నారు.

# బిట్స్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**జయశంకర్ భూపాలపల్లి : వాస్తవం**

స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ యందు మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి ఈ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, ఈరోజునే మనం మకర సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకుంటామని తెలియజేశారు. రైతులకు పంట చేతికి వచ్చి, ఆ ధాన్యంతో పాయసం, వివిధ రకాల పిండి వంటకాలు చేసుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా సంతోషంగా గడుపుతారని తెలియజేశారు. భోగి పర్వదినం నాడు ఉదయాన్నే భోగి మంటలు, పిల్లలకు భోగి పండ్లు పోసి, ఆశీర్వదించడం, సంక్రాంతి పర్వదినం రోజు రైతులంతా కుటుంబంతో ఆనందంగా గడుపుతూ పండగ నిర్వహించుకోవడం అలాగే కనుమ దినం నాడు నోములు నోసే వారు నోముకుంటారని తెలియజేశారు. ఈ పండగ మూడు రోజులు అంగరంగ వైభవంగా తెలుగు రాష్ట్రాలు జరుపుకుంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాలలో సంక్రాంతి పర్వదిన శోభను తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఉపాధ్యాయులంతా పిల్లలకు భోగి పండ్లు పోయడం,భోగి మంటలు నిర్వహించడం,సంక్రాంతి పండుగను కూడా వివిధ రకాల పిండి పదార్థాలతో అలంకరించడం, బొమ్మల కొలువు మరియు నోములు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు




తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. పిల్లలు హరిదాసుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయుల సమక్షంలో కొత్త కుండలో పాలు పొంగించి విద్యార్థులు,ఉపాధ్యాయులు సంక్రాంతికి స్వాగతం పలికారు. అలాగే సెలవు దినాలలో చిన్నపిల్లలకు సినిమా హాలు ఏ విధంగా ఉంటుందో తెలియజేయడానికి ఎల్కేజీ మరియు యూకేజీ చిన్నారులకు "పాప్ కార్న్ డే" ను నిర్వహించారు. సినిమా హాల్‌లో టికెట్ ఎలా ఉంటుందో , ఎలా విక్రయిస్తారో మరియు విరామ సమయంలో పాప్ కార్న్ ఎలా అమ్ముతారో విద్యార్థులకు ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గౌరవ తల్లిదండ్రులు అందరికీ పాఠశాల తరఫున మరియు యాజమాన్యం తరపున ముందస్తుగా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదాలపై
# అవగాహన సదస్సు



**వాస్తవం : రామగిరి**

మంథని జేఎన్టిటియు ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీపై మెగా సంస్థ అవగాహన సదస్సు నిర్వహించింది. జాతీయ రోడ్ సేఫ్టీ మాసాన్ని పురస్కరించుకొని మెగా ఇంజనీరింగ్ ఇండియా లిమిటెడ్ నిర్వహించిన అవగాహన సదస్సులో రోడ్ సేఫ్టీ నిపుణులు ఈసరి సూర్యప్రకాశ్ రెడ్డి హాజరై ప్రజెంటేషన్ ఇచ్చారు. రోడ్ ప్రమాదాలకు కారణాలు,దీని వల్ల జరిగే అనర్ధాలు, తీసుకోవాల్సిన చర్యలు,ట్రాఫిక్ నిబంధనలు,ఆర్థిక నష్టం,కుటుంబాలు ఇబ్బంది పడడం లాంటివి ఫిగర్స్ తో సహ విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ప్రపంచంలోనే రోడ్డు ప్రమాదాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉందని విద్యార్థులకు కనువిప్పు కలిగించారు. ఇటీవలనే కళాశాలలో చదువుతున్న మెకానికల్ ఫైనలియర్ విద్యార్థి విఘ్నేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెంచడం బాధకరమని వాపోయారు. అనంతరం విద్యార్థులతో రోడ్ సేఫ్టీపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెసిడెన్స్ ఇంజనీర్ కోటీశ్వర్రావ్, మెటిరియల్ ఇంజనీర్ టి. వెంకటేశ్వర్లు,సీనియర్ ఇంజనీర్అమ్లేష్,సేఫ్టీ ఇంజనీర్ బహ్రా ప్రేమానంద్, ప్రాజెక్టు ఇంజనీర్ రత్తయ్య, వినేశ్,శ్రీనివాస్,అశోక్, దీపక్,చౌరేషియా,సతీష్,భరద్వాజ్ తదితరులు పాల్గోన్నారు.

## పి ఎ సి చైర్మన్ గాంధీ చే
## న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీలు ఆవిష్కరణ



**వాస్తవం : శేరిలింగంపల్లి**

శుక్ర వారంరోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ నూతన సంవత్సర డైరీలు, తెలుగుజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను తమ ప్రియతమ నేత శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్,రమేష్ యాదవ్,కృష్ణ యాదవ్,యాదిరెడ్డి,అవధిష్ నారాయణ,హనుమంత రెడ్డి,మల్లేష్ యాదవ్,టి వెంకటేష్,ఆంజనేయులు,రేపల్లె అశోక్,జైపాల్ రెడ్డి,నరసింహారెడ్డి,సందీప్,పుండరీకం,సన్నీ యాదవ్, వీరన్న,పగిడి శివ,సత్యనారాయణ,పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీ అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## పతంగుల దుకాణాలలో పోలీసుల దాడులు

### చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసిన పోలీసులు

**హత్నూర : వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల 12వ వార్డులో కాసాల 12వ వార్డులో శుక్రవారం పతంగుల దుకాణాలపై హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి దాడులు నిర్వహించారు. చైనా మాంజా విక్రయిస్తున్నారన్న సమాచారంతో పలు పతంగుల దుకాణాలపై దాడులు చేసి,సోదాలు చేయగా చైనా మాంజా విక్రయిస్తున్న దుకాణాదారుడు మహమ్మద్ వాజిద్ అలీ వద్ద చైనా మాంజా దొరికింది. దీంతోఅతని పై కేసు నమోదు చేసి చైనా మాంజాను స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఈ సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చైనా మాంజా ను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. అయినా కూడా దుకాణాదారులు అక్రమంగా చైనా మాంజా విక్రయిస్తున్నారని,వారి దుకాణాలను గుర్తించి దుకాణదారుడు మహమ్మద్ వాజిద్ అలీ పై కేసు నమోదు చేసి చైనా మాంజా ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు .ఇప్పటికైనా పతంగుల దుకాణాదారులు స్పందించి చైనా మాంజా విక్రయాలను మానుకోవాలన్నారు. చైనా మాంజా వాడడం వల్ల ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు పక్షలు గాయపడుతున్నాయన్నారు. కావున చైనా మాంజా విక్రయించిన,కొన్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

